ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం | 1 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 5


# ఇప్పపువ్వు లడ్డుకు మోడీ ఫిదా

ప్రధాని మోదీ మదిలో ఆదిలా బాద్ ఆదివాసి
గిరిజన మహిళల ఉత్పత్తులు
గిఫ్ట్ ఆఫ్ నేచర్ నిలుస్తున్నారని ఆదివాసి మహిళలకు ప్రశంస
దేశవ్యాప్తంగా పరిచయమైన ఆదిలాబాద్ ఇప్పపువ్వు లడ్డు
మంచి పోషక విలువలు కలిగిన ఈ లడ్డుకు భలే డిమాండ్

5

## అదిలాబాద్ జిల్లాలో ఘనంగా

# రంజాన్ పండుగ

ఊరురా ప్రత్యేక ప్రార్ధనలు,
చిన్న పెద్ద తేడా
లేకుండా అలై బలై
ప్రార్ధనల అనంతరం ముస్లిం
యువకుల నిరసన
నల్ల బ్యాడ్జీలు ధరించి వర్క్
బోర్డ్ బిల్లుకు వ్యతిరేకంగా
నినాదాలు





**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 31, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో రంజాన్ ఉత్సవాలు సోమవారం ఘనం గా నిర్వహించారు. ఊరూరా, గ్రామ గ్రామాన, ప్రతి పల్లెలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థ నలు జరిపి అల్లాః ను సుఖ సంతోషాలతో ఉంచాలని వేడు కున్నారు. చిన్నా, పెద్దా, తేడా లేకుండా ఒకరినొకరు అలైబలై చేసుకుంటూ శుభాకాంక్షలు తె లిపారు. ఇద్గా ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపిన ముస్లిం యు వకులకు, ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపేందుకు పె ద్ద ఎత్తున వివిధ పార్టీల నాయ కులు, ప్రజా ప్రతినిధులు, అధి కారులు బారులు తీరారు. ప్రార్థనల అనంతరం ఇళ్లకు చేరుకొని ఒకరినొకరు శుభా కాంక్షలు తెలియ జేసుకుంటూ ప్రత్యేక ఆహారపదార్థాలను, ..మిగతా 2లో



## రాజీవ్ యువ వికాసం పథకం

# గడువు పొడగింపు

ఏప్రిల్ 14 వరకు దరఖాస్తుల స్వీకరణ
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి
శాంతి కుమారి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 31, (ప్రజా జ్యోతి)** నిరుద్యోగ యువతీ యువకు లకు స్వయం ఉపాధి స్థాపన కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ప్రారంభించిన రాజీవ్ యువ వికాస పథకం గడువు పొడిగించినట్లు రాష్ట్ర ప్రభు త్వం ప్రకటించింది. ఈ మేరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తె లంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధా న కార్యదర్శి శాంతి కుమారి, డిప్యూటీ సీఎం బట్టి విక్ర మా ర్క తదితరులు కలెక్టర్లకు వివ రించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్ర తిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువవికాసం స్వయం ఉపాధి పథకాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ, బీడబ్ల్యూ ఎస్ కు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు దరఖా స్తు చేసుకొని ప్రజాపాలన సేవా కేంద్రం మండల పరిషత్ కా ర్యాలయంలో..మిగతా 2లో

## రికార్డుల నిర్వహణ, నవీకరణ

# సక్రమంగా నిర్వహించాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్
గ్రామ గ్రామాన సందర్శించి పో లీస్ మీకోసం కార్యక్రమాన్ని ని ర్వహించాలి
విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ ను పున ప్రారంభించాలి
ఎవరికి కేటాయించిన విధుల ను వారు క్రమశిక్షణతో నిర్వ హించాలి
ప్రతిరోజు బ్లూ కోర్ట్, డైల్ 100 విధులను పరిశీలించాలి
కోర్టుల నందు నేరస్తులకు శిక్ష లు పడే విధంగా చార్జిషీట్ దా ఖలు చేయాలి



2

## రాజీవ్ యువ వికాసం పథకం
# గడువు పొడగింపు

**మొదటి పేజీ తరువాయి...**

మున్సిపల్ కార్యాలయంలో అందచేయాల ని , మీ సేవా కేంద్రాలలో దర ఖాస్తులు చేసు కొనేవారు అద నపు చార్జీలు చెల్లించనవసరం లేదని స్పష్టం చేశారు. దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ఈ నెల 14 వరకు పొడిగించారని, ఆస క్తి గల వారందరూ ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకో వాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సంద ర్భంగా సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వి కాసం పథకం పై రాష్ట్ర డిప్యూ టీ సి ఎం బట్టి విక్రమార్క, రా ష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి నిర్వహించిన వీడియో కాన్ఫరె న్స్ లోక్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలె క్టర్ రాజర్షి షా, అదనపు కలెక్ట ర్ శ్యామలాదేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూ టీ సీఎం భట్టి విక్రమార్కమల్లు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభు త్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టి, నిరుద్యోగ యువతకు వివిధ రంగాలలో అవకాశాలు కల్పిం చడం జరుగుతుందని, అధికా రులు ఈ కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని అన్నా రు. సోమవారం సాయంత్రం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, జిల్లా కలెక్టర్ల తో వీడియో కా న్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమా వేశం నిర్వహించి అధికారుల కు పలు సూచనలు చేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్ల పై వారు నిల బడాలన్న మహో న్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బం దులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభు త్వం రాజీవ్ యువ వికాసం ప థకానికి పదివేల కోట్లు ఖర్చు చేస్తుందని, అధికారులు ఈ పథకాన్ని పకడ్బందీగా నిర్వ హించాలని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి డ్రీమ్ ప్రా జెక్ట్ అని వివరించారు. ముఖ్య మంత్రి , తాను ఈ పథకం ప్రగ తిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. వరుస సెలవుల నేప థ్యంలో ఏప్రిల్ 14 వరకు దర ఖాస్తు గడువు పెంచడం జరి గిందనీ, జూన్ 2 న అర్హులకు మంజూరు పత్రాలు అందజే యాలని , జూన్ 2 నుంచి 9 వ రకు ప్రతి రోజు ఒక మండలం చొప్పున నియోజక వర్గం అం తటా మంజూరు లెటర్లు అంద జేయాలని తెలిపారు. జూన్ 9 తర్వాత శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించాలని, 50 వేల వ రకు లబ్ధి పొందిన వారికి వా రం రోజుల పాటు, 50 వేల నుంచి రెండు లక్షల వరకు లబ్ధి పొందిన వారికి 15 రోజుల పాటు,రూ 2 లక్షల నుంచి నాలుగు లక్షల వరకు ప్రయో జనం పొందిన వారికి నెల రో జుల పాటు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. శిక్షణ పూర్తి చే సుకొని వచ్చిన వారికి వెంటనే గ్రౌండింగ్ చేసి నగదు అందజే యాలని కోరారు. జూలై మొద టి వారంలోగా పూర్తిచేయాల ని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువత ఇ బ్బందులు ఎదుర్కోకుండా ఎ ప్పటికప్పుడు సమస్యలు పరి ష్కరించేందుకు ప్రతి జిల్లాలో ఒక అధికారిని నియమించాల ని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామల దేవి, కమిషనర్ సివిఎన్ రాజు, ఈడి ఎస్సీ కార్పొరేషన్ మనో హర్, బి సి కార్పొరేషన్ ఈడి రాజాలింగు, ఈడిఎం రవి పా ల్గొన్నారు.



## ఉగాదికి ఉట్నూరు పుస్తక ఆవిష్కరణ
### పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 30, (ప్రజా జ్యోతి)** ఉట్నూరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఉట్నూరు సాహితీ వేదిక, దేవకియా సాహితీ సేవా ఫౌండే షన్ ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాదిని పు రస్కరించుకుని బహుభాషాలో కవులు రచించిన ఉగాదికి ఉ ట్నూరు పుస్తకాని ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ భొజ్జు పటేల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొజ్జు మాట్లాడు తూ ఉట్నూరు మండల కేంద్రం లో కవుల రచనలు భద్రపరచ డానికి గ్రంథాలయం ఏర్పాటు చేసి సాహిత్యానికి పెద్ద పీట వే సి కవుల రచనల ముద్రణకు సహకారం అందిస్తూ కవులను ప్రోత్సహించడం జరుగుతుంద ని అన్నారు. ఈ కార్యక్రమంలో కవుల కవి సమ్మేళనం అలరిం చింది. ఈ కార్యక్రమంలో కవు లను, గాయకులను దేవకియా సాహితీ సేవా స్మారక పురస్కా రములు అందించారు. ఈ కా ర్యక్రమంలో ఉట్నూరు సాహితీ వేదిక అధ్యక్షులు జాదవ్ బంక ట్ లాల్, గౌరవ అధ్యక్షులు రా థోడ్ భీంరావ్ నాయక్, వ్య వ స్థాపక ప్రధాన కార్యదర్శి డాక్టర్ మనోహర్, మర్సకోలతిరుపతి, కట్టా లక్ష్మణాచారి, రాథోడ్ శ్రా వణ, ప్రచార కార్యదర్శి మోతి రామ్, ఉట్నూరు సాహితీ వేది క కవులు, తదితరులు పాల్గొ న్నారు.

## అదిలాబాద్ జిల్లాలో ఘనంగా
# రంజాన్ పండుగ




**మొదటి పేజీ తరువాయి...**

వంటకాలు ఆరగించారు. గత 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు పాటించి సోమవారం నాటికి వాటికి పూర్తి చేశారు. గత నెలరోజుల క్రితం నెలవంక కనిపించగానే ప్రారంభమైన ఈ ఉపవాస దీక్షలు నేల పూర్తి అయిన తరువాత మరోసారి నెలవంక కనిపించిన తర్వాత నే పూర్తి చేసి రంజాన్ పండుగ ను ఉత్సాహంగా, సంతోషాల తో ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజామున లేచి నూత న వస్త్రాలు ధరించి ఇద్గా వద్ద కు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశా రు. ఇమామ్ జరిపిన ప్రార్థన లతో వీరు వీరంతా ఆయన అ డుగుజాడల్లో ప్రార్థనలు జరి పారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ ఎస్ తదితర పార్టీల నాయ కులు పెద్ద ఎత్తున ఇద్గా ల వద్ద కు చేరుకొని ముస్లిం సోదరుల కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలి యజేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ ఆసిఫాబాద్ మంచిర్యాల తదితర జిల్లాలో కూడా ఈ రంజాన్ పండుగను ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు.

### వక్ఫ్ బోర్డు బిల్లు పై నిరసన

రంజాన్ పండుగ ప్రార్థనలు అనంతరం ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున నిరసనలు తెలి యజేశారు. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల ఆసిఫా బాద్ కొమరం భీం జిల్లాలలో ముస్లిం సోదరులు వక్ఫ్ బోర్డు బిల్లును నిరసిస్తూ పెద్ద ఎత్తున నిరసనలు తెలియజేశారు. న ల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీలు నిర్వహించారు. వక్ఫ్ బోర్డు ఆ స్తులను రక్షించాలని డిమాండ్ చేస్తూ ముస్లింలు పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించారు. ము స్లింలు చేపట్టిన ఈ నిరసన కా ర్యక్రమానికి పెద్ద ఎత్తున కాంగ్రె స్, బిఆర్ఎస్, పార్టీల నాయ కులు మద్దతు తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నల్ల బ్యాడ్జీలతోపాటు ప్రత్యేక పేకార్డులు ధరించి నిరసన ర్యాలీలు నిర్వహించారు.

### గట్టి పోలీసు బందోబస్తు

రంజాన్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సం ఘ టనలు చోటు చేసుకోకుండా ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో ఆది లాబాద్ జిల్లాలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చే శారు. ఆడుగడుగున పోలీసు లు, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమాచా రాన్ని జిల్లా కేంద్రానికి చేరేలా ఏ ర్పాట్లు చేశారు. ఈ పండుగ, ప్రార్థన ల అనంతరం నిరసన లు తెలియజేయనున్నట్లు పో లీసులకు ముందస్తు సమాచా రం అందింది. వెంటనే తేరుకు న్న జిల్లా ఎస్పీలు, ప్రత్యేక పోలీ స్ బలగాలను దించి గస్తీని ముమ్మరం చేశారు. ప్రార్థన స్థ లాల వద్ద గట్టి పోలిసు బంధో భస్తును ఏర్పాటు చేశారు. ప్ర ధాన కూడలిలా వద్ద కూడా పోలీసు నిఘా తోపాటు బం దోబస్తు ఏర్పాటు చేశారు. నిర్మ ల్, అదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జిల్లాలో ఎటుచూసిన పోలీస్ బలగాలు మోహరించాయి. ఢిల్లీ, మహారాష్ట్ర తదితర ప్రాం తాల్లో చోటు చేసుకున్న సంఘ టనల దృష్ట్యా మరింత గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇటువంటి అవాంఛనీయ సం ఘటనలు జరగకుండా ప్రశాం తంగా జరగడంతో పోలీసులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకు న్నారు.

## రికార్డుల నిర్వహణ, నవీకరణ
# సక్రమంగా నిర్వహించాలి

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 31 (ప్రజాజ్యోతి)** సోమవారం జైనథ్ పోలీస్ స్టేష న్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సి బ్బందిని ఉద్దేశించి పలు సూచ నలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో రికార్డుల నిర్వహణ, నవీ కరణ ప్రతిరోజు సరైన సమ యంలో నిర్వహిస్తూ ఉండాలి అని తెలిపారు. ప్రతి గ్రామానికి విలేజ్ పోలీస్ ఆఫీసర్ ను కే టాయించి పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్య లను విపియో ద్వారా పరిష్క రించే దిశగా వ్యవస్థను నిర్మిం చాలి అని తెలిపారు. ప్రతి గ్రా మీణ సాయంత్రం సమయాల లో సిఐ స్థాయి, ఎస్ఐ స్థాయి అధికారులు సందర్శిస్తూ గ్రా మం లో ఉన్న సమస్యలను ఉ న్నతాధికారుల దృష్టికి తీసుకు వస్తూ పరిష్కరించే దిశగా పోలీ సు మీకోసం అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. సిబ్బందికి ఎలాంటి సమస్య లున్నా ధైర్యంగా తెలుపాలని వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వీలైనంత వరకు అ న్ని పోలీసు కార్యాలయాలలో సిబ్బందికి వారాంతపు సెలవు పద్ధతిని అమలు చేసే విధంగా సిబ్బంది విధులను కేటాయిం చాలని అన్నారు. మండలంలో ఉన్న రౌడీ లపై సరైన రౌడీ షీ ట్లు ఏర్పాటు చేసి ప్రతిరోజు ప ర్యవేక్షించాలి అని తెలిపారు. గంజాయి పూర్తిగా నిర్మూలించే వరకు సమాచార వ్యవస్థను మరింత పటిష్టంగా మెరుగు ప రచుకొని మాదక ద్రవ్యాలను పూర్తిగా అరికట్టాలని తెలిపా రు. బ్లూ కోర్ట్, 100 డైల్ ప్రతి రోజు



పెట్రోలింగ్ గస్తీ నిర్వహి స్తూ ఎలాంటి ఆ సాంఘిక కా ర్య కలాపాలైన నిర్వహించకుం డా కట్టుదిట్టమైన చర్యలు తీ సుకోవాలని తెలిపారు. సిబ్బం ది ప్రతి ఒక్కరూ సరైన క్రమశిక్ష ణ, జవాబు దారి తనం, అలవ ర్చుకోని, అవలంబించాలని, నీ తి, నిజాయితీలతో విధులను నిర్వర్తించాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారి ఎప్పటి కప్పుడు కోర్టుల లో నిందితుల కు, నేరస్తులకు శిక్షలు పడే వి ధంగా సాక్షులను సరైన సమ యంలో కోర్టుల కు హాజరు పరి చేలా చూసుకోవాలన్నారు. సి బ్బంది విధులు సీఐ, ఎస్ఐ స్థా యి అధికారులకు మంచి పేరు ను వచ్చే విధంగా ఉండాలన్నా రు. స్టేషన్ రిసెప్షన్ వద్ద ఎక్కు వ ఫిర్యాదులు వచ్చే విధంగా సిబ్బంది ఫిర్యాదుదారుల సమ స్యలను సత్వరమే పరిష్కరిం చే దిశగా విధులను నిర్వర్తించా లని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, జైనథ్ సి ఐ డి సాయినాథ్, ఎస్సై వి పురుషో త్తం సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.

# అనుమతులు లేకుండా కల్లు కాంపౌండ్స్ నిర్వహించే వారిపై కేసులు నమోదు











**రూరల్ సీఐ కే ఫణిధర్**

**పలు కల్లు కాంపౌండ్స్ పై రైడ్**

**మావల, ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లలో రెండు కే సులు నమోదు**

**వీటితోపాటు నాలుగు కేసులు ఎక్సైజ్ శాఖకు అందజేత**

**విడీసీలు ప్రభుత్వ అనుమతు లు లేకుండా కల్లు కాంపౌండ్స్ నిర్వహిస్తే కేసులు నమోదు**

**అసాంఘిక కార్యకలాపాలపై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక దృష్టి, చర్యలు**

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 31, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ అనుమతులు లేకుం డా కల్లు కాంపౌండ్స్ నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకో బడతాయనే జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సోమవారం రూరల్ సర్కిల్ పరిధిలో మావల పోలీ స్ స్టేషన్ పరిధిలోని బట్టి సావ ర్గం లో కల్లు కాంపౌండ్ నిర్వ హిస్తున్న నాగరాజుగౌడ్ అనే వ్యక్తిపై మావల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని, అదేవిధంగా రూర ల్ పోలీస్ స్టేషన్ పరిధిలో యా పలగూడ గ్రామం లో విడిసి కి డబ్బులు చెల్లించి ప్రభుత్వ అ నుమతి లేకుండా లైసెన్స్ లే కుండా కల్లు కాంపౌండ్ నిర్వ హిస్తున్న దినేష్ గౌడ్, యాపల్ గూడా వీడీసీపై కేసు నమోదు చేయడం జరిగిందని రూరల్ సీఐ కె ఫణిందర్ తెలిపారు. అదేవిధంగా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తంతోలి గ్రా మం బంగారి గూడ గ్రామం బృందావన్ కాలనీ చిట్యాల బోరి గ్రామం వద్ద అక్రమంగా అనుమతులు లేకుండా నిర్వ హిస్తున్న కల్లు కాంపౌండ్లపై నాలుగు ఎక్సైజ్ కేసులు న మోదు చేసి ఎక్సైజ్ శాఖకు అందజేయడం జరిగిందని తెలి పారు. అనుమతులు లేకుండా జిల్లా వ్యాప్తంగా ఎలాంటి కల్లు కాంపౌండ్లు నిర్వహించినా, అ లాంటి అసాంఘిక కార్యకలా పాలు విడిసి వాళ్ళు నిర్వ హించినా, విడిసి వారిపై కూడా కఠిన చర్యలు, పోలీసు శాఖ కేసులు నమోదు చేయబడ తాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాలను తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో రూరల్ సీఐ తో పాటు సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఎస్సై ముజాహిద్ సిబ్బంది త దితరులు పాల్గొన్నారు.

# దేశంలో సమానత్వమే ముఖ్యం



**కాగజ్ నగర్ రూరల్: మార్చి31 (ప్రజాజ్యోతి)** కోమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ నందు సమాచార హక్కు రక్షణ చట్టం 2005 ఆసిఫాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సౌత్ ఇండియా బెస్ట్ ఆర్టిఐ ఆక్టివిస్ట్ %డ% ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి ట్రేట్కనర్ మహమ్మద్ అష్రాఫ్ ని, వారి కార్యాలయంలో కలిసి రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. బిన్నత్వంలో ఏకత్వం మాదిరిగా దేశ ప్రజలందరూ కుల మతాలకు అతీతంగా, ఎలాంటి తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరు సమానత్వంతో, సంతోషంగా జీవించాలని కోరారు. ఎలాంటి విభేదాలకు తావివ్వకుండా సమానత్వంతో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా జీవించడం ముఖ్యమన్నారు. అందరం భారతీయులమేనని, ప్రతి ఒక్కరు దేశ అభివృద్ధికి కృషి చేసే విధంగా రాజ్యాంగంపై, చట్టాలపై అవగాహన కల్పించుకుంటు, అన్ని రంగాలలో రాణిస్తూ ఉన్నత స్థాయికి ఎదిగి పౌరులు అందరూ చేయాలని ఆర్టిఐ కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్, సౌత్ ఇండియా బెస్ట్ ఆర్.టి.ఐ యాక్టివిస్టు అష్రఫ్, సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగరి ప్రవీణ్, జిల్లా ముఖ్య సలహాదారులు ఆర్ కృష్ణ, సిర్పూర్ డివిజన్ అధ్యక్షులు నాగేష్, కాగజ్నగర్ మండల కార్యదర్శి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



## బాబాపూర్ గ్రామంలో 35 లక్షలు సీసీ రోడ్‌లను ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు శ్రీ కొక్కిరాల విశ్వప్రసాద్ రావ్ గారు

**ఆసిఫాబాద్:మార్చ్ 31 ప్రజాజ్యోతి:** నియోజక వర్గం బాబా పూర్ గ్రామ పంచాయితి లో 35 లక్షల సీసీ రోడ్ లను ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు శ్రీ కొక్కిరాల విశ్వప్రసాద్ రావ్ గారు శ్రీ సంత్ సద్గురు సేవా లాల్ మహారాజ్ జగబంధ దేవీ ఆలయంలో మరియూ తెలివాడ లో హనుమాన్ మందిర్ లో సీసీ పనులు ప్రారంభించారు, అలాగే భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేద్దాం అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మసాదే చరణ్, మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ గదవేణి మల్లేష్, బాధవత్ ఇందులాల్ నాయక్ గారు గారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల చునర్కర్ వాసంత్రావు, దీపక్, అబాజీ, కావాల్కర్, సుభాష్, సాకారం, కిషన్ పటేల్, జిల్లా రైతు అధ్యక్షులు వైరాగడే మారుతీ పటేల్, శంకర్, సత్రవేణి రాజన్న, అరుణ్, బాధవత్ శివ ప్రసాద్ నాయక్ గారు %హజూ% అట్రాసిటీ సబ్యులు గోపాల్ నాయక్ గారు పాల్గొన్నారు.

# పల్లెపై పగ పట్టేనా ప్రభుత్వాలు?

## నేటికి కూడా ఖిరిడి గ్రామపంచాయతీకి బీటీ రోడ్డు లేకపాయే






**కొమరం భీం జిల్లా ప్రతినిధి మార్చ్ 31 ప్రజా జ్యోతి** ప్రజల కోసం ప్రభుత్వాలు ఏర్పడుతున్నప్పటికీ పల్లెటూరి ప్రజలను యాది మరిచే న ప్రభుత్వాలు అనడానికి నిదర్శనం కొమరం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండలం కిరిడీ గ్రామపంచాయతీకి నేటికీ కూడా బీటీ రోడ్డు లేకపోవడం పల్లె వాసులను పట్టించుకోని ప్రభుత్వాలు అనడంలో సందేహం లేదంటున్న స్థానికులు ప్రభుత్వాలు మారిన ప్రజల సమస్యలు సమస్యలుగానే మిగిలిన పట్టించుకోని పాలకులు ఎందుకింత నిర్లక్ష్యం ? ఇంకెప్పుడు ఖిరిడి గ్రామ పంచాయతీకి బీటీ రోడ్డు మంజూరు అయ్యేది ఎన్నడు బీటీ రోడ్డు ఏసేది ఎన్నడు పల్లెటూరి ప్రజల రోడ్డు సమస్య తీరేది ఎన్నడు మనకు స్వతంత్రం వచ్చి 70 సంవత్సరాలు పైగా పూర్తయినా కానీ ఈ పల్లె పరిస్థితి మారే దే న్నడు ఇక్కడ నివసిస్తున్న ప్రజలు తమకు బీటీ రోడ్డు కావాలని పలుమార్లు పలు రకాలుగా ప్రభుత్వాలకు నిరసన రూపంలో తెలియపరిచిన ప్రజలు పాదయాత్రగా వెళ్లి సాక్షాత్తు జిల్లా కలెక్టర్ కు తమ సమస్యను తెలిపిన సమస్యను పరిష్కరించలేని ప్రభుత్వాల పట్ల ప్రభుత్వ అధికారుల పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ప్రజలు ఇప్పటికైనా నూతన ప్రభుత్వం ఖిరిడి గ్రామ పంచాయితీకి ఇటు మండల కేంద్రానికి జిల్లా కేంద్రానికి గల కిలోమీటర్ బీటీ రోడ్డు వేసి ప్రజల సమస్యలు తీర్చాలని కోరిన ప్రజలు



## కొట్నకే వెంకట్రావ్..
# గ్రామ పటేల్.. బాంబర

విశ్వ వసు నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించు కొని గత నాలుగు శతాబ్దాల నుండి , పెద్దలు ఆచరించిన సంప్రదాలకు అనుగుణంగా, ప్రతి సంవత్సరం గ్రామ పటేల్ కొట్నకే వెంకట్రావు మరియు కొట్నకే అమృత రావు, వారి సమక్షంలో ఉగాదికి ముందు రోజు కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ గ్రామస్తులందరికీ నవధాన్యాలతో కూడిన గుడాలను తినిపిస్తారు, మరుసటి రోజు ఉగాది పండుగ రోజు నూతన సంవత్సరాన్ని స్వాగతం పలుకుతూ వివిధ రకాల కూరగాయలతో కూడిన గుడాలను గ్రామస్తులందరికీ, సామూహికంగా వడ్డిస్తారు, దానికి ముందు గ్రామదేవతలకు నైవేద్యం చూపించి, తదనంతరం బసవరాజులకు ముందుగా నైవేద్యం చూపించి, సామూహికంగా గ్రామస్తులందరూ పటేల్ నివాసంలో భుజిస్తారు, ఉగాది పండుగ సందర్భంగా, మా గ్రామంలో ప్రతి ఒక్కరు కూడా సుఖశాంతులతో, ఆయురారోగ్య లతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఉద్దేశంతో, హిందూ సంప్రదాయం ప్రకారం గత నాలుగు శతాబ్దాల నుండి ఈ ఆచారాన్ని పాటిస్తున్నామని, ఆయన తెలిపారు.

# కొట్నాక్ కమల బాయి... ఆదివాసి మహిళా సంఘం అధ్యక్షురాలు



**వాంకిడి, మార్చ్ 31(ప్రజాజోతి )** వాంకిడి మండలంలోని బంబర గ్రామం. ఉగాది పర్వదినాన్ని పురస్కరించు కొని, ప్రతి సంవత్సరం గ్రామ పటేల్ నివాసంలో తరతరాల నుంచి వచ్చిన సాంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా పురుషులతో సమానంగా, మహిళల గూడ పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం, ప్రతి సంవత్సరం ఉగాదినాడు నిర్వహించే కార్యక్రమంలో రుచికరమైన పిండి వంటలు , మహిళలు చేసి గ్రామస్తులు తినిపిస్తాం, ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న గ్రామ పటేల్ కు మా కృతజ్ఞతలు..

# ప్రజలు మంచినీటిని పొదుపుగా వాడుకోవాలి

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 31, (ప్రజా జ్యోతి)** భూగర్భ జలాల స్థాయి భారీ గా తగ్గిన నేపథ్యంలో ప్రజలు మంచినీటిని పొదుపుగా వాడు కోవాలని, వర్షాలు కురిసేంత వరకు ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మె ల్యే పాయల్ శంకర్ సూచించా రు. పట్టణ పరిధిలోని వార్డు లకు మంచి నీరు సరఫరా అ య్యే లాండ సాంగి వాగు వద్ద పరిసరాలను ఆయన ఇంజినీ రింగ్, మున్సిపల్ అధికారుల తో పరిశీలించారు. వాగులో నీ రు ఎండిపోవడంతో రానున్న రోజుల్లో నీటి సరఫరా ఏ విధం గా చేపట్టాలన్న అంశాలపై చ ర్చించారు. వేసవిలో నీటి సర ఫరాకు ఇబ్బంది కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఉన్న తాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ గత ముప్పై ఏళ్లలో ఎన్నడూ లేనివిధంగా కరవు ఉందని, భూగర్భ జలాల స్థా యి పూర్తిగా పడిపోవడం ఆం దోళనకరమని అన్నారు. అయి నప్పటికీ ప్రజలకు మంచినీటి సరఫరాలో ఇబ్బంది కలగకుం డా అన్ని చర్యలు తీసుకుంటా మని తెలిపారు. నీటి ఇక్కట్లు పెరగక ముందే అందుబాటులో ఉన్న వనరులను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. వీరితోపాటు బీజేపీ నాయకు లు వేద వ్యాస్, ఆకుల ప్రవీణ్, లాలా మున్నా, జోగురవి, రాజే ష్, కిష్టన్న, విట్టల్, శ్రీనివాస్, త దితరులున్నారు.

# సాంప్రదాయ ఆచారాలకు ప్రతీకగా బంబారా గ్రామం



కార్పెత యేసు...
గ్రామ
పెద్ద మనిషి......





**వాంకిడి, మార్చ్ 31( ప్రజా జ్యోతి )** గత నాలుగు శతాబ్దాల నుండి ప్రతి ఉగాదికి, క్రితం రోజు, మరుసటి రోజు ఉగాదినాడు అంగా రంగ వైభవంగా గ్రామస్తులందరికీ అన్ని నవధాన్యాలతో గుడాలు చేసి అందరిని భోజనానికి ఆహ్వానిస్తాం. ఈ సంప్రదాయం తాత ముత్తాతల నుండి వస్తున్నటువంటి ఆచారం..

# తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించిన తుడుం దెబ్బ రాష్ట్ర కన్వీనర్, కో కన్వీనర్లు

### ఏప్రిల్ 12 13 14 తేదీలలో కొమురంభీం ద పోరుగడ్డ జోడేఘాట్ లో రాష్ట్ర మహా సభల నిర్వహణ అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు



**ఆసిఫాబాద్: మార్చ్ 31 ప్రజాజ్యోతి ప్రతినిధి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం తుడుం దెబ్బ రాష్ట్ర కన్వీనర్ బుర్స పోచయ్య, రాష్ట్ర కో కన్వీనర్లు కోట్నాక విజయ్ కుమార్, గోడం గణేష్ , తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభల గోడపత్రులను ఆవిష్కరించి, అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కుమ్రం భీం పోరాట గడ్డ అయిన కెరమెరి మండలం జోడేఘాట్ లో రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 12, 13, 14. తేదీలలో మూడు రోజులపాటు సుదీర్ఘ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ రాష్ట్ర మహాసభలలో ఆదివాసి హక్కులను చట్టాలను రక్షించడానికి నిర్వీర్యం అవుతున్న హక్కులను తిరిగి కాపాడుకోవడానికి భవిష్యత్తు కార్యాచరణ ఉద్యమ కార్యచరణ సిద్ధం చేసుకుని రాష్ట్ర మహాసభల అనంతరం ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఉద్యమానికి పూర్వవైభవం తీసుకొచ్చి హక్కులను సాధించేవరకు నిరంతరం పోరాడుతామని అన్నారు. ఈ మహాసభలకు ప్రముఖులను కూడా ఆహ్వానిస్తున్నట్లు వారి వారి యొక్క సలహా సూచనలను కూడా తీసుకొనున్నట్లు.అదేవిధంగా గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ కమిటీలను బలోపేతం చేయనున్నామని అన్నారు. ఈ మహాసభలకు ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నాయకులు అందరు కూడా రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు అజయ్ కుమార్, తుడుం దెబ్బ అదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్, ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సలాం వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వర్గ విస్తరణలో మాల సామాజిక వర్గానికి చోటు కల్పించాలి



**కుంరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మార్చ్ 31(ప్రజాజోతి )** కుంరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్రం లో జనాభా పరంగా రెండవ అతి పెద్ద సామాజిక వర్గం అయినటువంటి మాల సామాజిక వర్గంలో మరొకరికి మంత్రి వర్గం లో చోటు కల్పించాల్సిందేనని కొమురంభీం – ఆసిఫాబాద్ జిల్లా ఆల్ ఇండియా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టి, ఓబీసీ %డ% మైనారిటీస్ ఆర్గనైజేషన్ కన్వీనర్ మానిక్.డోంగ్రే కోరారు. మాదిగ సామాజిక వర్గం లో నుంచి ఇదివరకే ఒక మంత్రి, శాసన సభ స్పీకర్ గా, ప్రభుత్వ విప్ గా దీంతో పాటు మాదిగ సామాజిక వర్గం నుంచి ఒకరు ఏఐసిసి కేంద్ర కమిటీ సభ్యునిగా మరియు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా మొత్తం అయిదు గురు కీలక పదవుల్లో ఉన్నారు.కానీ మాల సామాజిక వర్గంలో నుంచి కేవలం ఒకరు మాత్రమే ప్రస్తుతం మంత్రి వర్గంలో ఉన్నారు.కావున త్వరలో చేబట్టబోయే మంత్రి వర్గ విస్తరణలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ప్రాధాన్యతలో భాగంగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి గారికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ పెద్దలను ఓ ప్రకటన లో కోరారు.



# బుద్ధగయలోని మహాబోధి మహా విహార్‌ను బౌద్ధులకు అప్పగించాలి

**వాంకిడి, మార్చ్ 31 (ప్రజాజోతి )** కుంరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రం లోని జేత్వాన్ బుద్ధ విహార్,బీహార్ రాష్ట్రంలోని బుద్ధగయ నగరం లోని మహా బోధి మహా విహార్ ను బౌద్ధులకు అప్పగించాలని కోరుతూ ఏప్రిల్ 5 వ తేదీన చలో బౌద్ధగయ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని బుద్ధ గయ వెళ్ళలేని వారు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ యందు ఇందిరాపార్క్ నుండి ట్యాంక్ బండ్ వద్ద గల బోధి సత్వ పరమ పూజ్య డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు మహా శాంతి యుత ర్యాలీ యందు పెద్దయెత్తున పాల్గొనాలని అలాగే ఈ నెల 3 వ తేదీన వాంకిడి మండల కేంద్రంలో శాంతి యుత ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున సమస్త బౌద్ధ బాంధవులు బాబా సాహెబ్ అంబేద్కర్ అనుయాయులు పెద్ద ఎత్తున ఇట్టి శాంతియుత కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని అలాగే ఈ నెల 5 వ తేదీన సామ్రాట్ అశోక్ జయంతిని ,11 వ తేదీన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ,14 న బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని ప్రతి గ్రామంలో ఘనంగా జరుపాలని సమతా సైనిక దళ్ జిల్లా ఇన్చార్జి దుర్గం సందీప్, పిలుపునిచ్చారు.ఇట్టిసమావేశంలో సమతా సైనిక సభ్యులు వాంకిడి బౌద్ధ సమాజ అధ్యక్షులు, మహాత్మా రాజేంద్రప్రసాద్ సమాజ అధ్యక్షులు ఖోబ్రాగడే విలాస్, అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి రాంటెంకె ప్రతాప్,కోశాధికారి విజయ్ ఉప్రే, రమేష్,జాడే సమతా సైనిక దళ్ సభ్యులు కోయల మహేష్, సెల్వట్కర్ రాకేష్, ప్రకాష్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పపువ్వు లడ్డుకు మోడీ ఫిదా



ప్రధాని మోదీ మదిలో ఆదిలా బాద్ ఆదివాసి గిరిజన మహిళ ల ఉత్పత్తులు




నార్నూరు మండలంలో మహిళా సంఘాలు తయారుచేసిన మొహాలు బాంబుతో తయారుచేసిన పరికరాల పరికరాల ఫోటో దృశ్యం ఫోటో దృశ్యం

**గిఫ్ట్ ఆఫ్ నేచర్ నిలుస్తున్నారని ఆదివాసి మహిళలకు ప్రశంస**

**దేశవ్యాప్తంగా పరిచయమైన ఆదిలాబాద్ ఇప్పపువ్వు లడ్డు**

**మంచి పోషక విలువలు కలిగి న ఈ లడ్డు కు భలే డిమాండ్**



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 31, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఏజెన్సీ కేంద్ర మైన ఉట్నూ రు ప్రాంతంలో ఇప్పపువ్వు లడ్డూల తయారీ పై ప్రధాని నరేంద్ర మోడీ ప్రశం సల వర్షం కురిపించారు. ఆది వారం 120వ ఎపిసోడ్ మన్ కీ బాత్ ప్రోగ్రాం లో ప్రధాని ప్ర త్యేకంగా ఇప్పపువ్వు లడ్డూ గురించి ప్రస్తావించారు. ఆది వాసి మహిళలు ఇప్పపువ్వు లడ్డూల తయారీ గిఫ్ట్ ఆఫ్ నే చర్ గా నిలుస్తున్నారని పేర్కొ న్నారు. అధిక పోషకాలు కలి గిన ఈ లడ్డు తయారీని ఆది వాసి మహిళలు శ్రద్ధతో తయా రీ చేయడంతో ప్రధాని మోదీ అభినందించారు. అదేవిధంగా మధ్యప్రదేశ్ లోని చెంగు వాన జిల్లాలో ఇప్పపువ్వు బిస్కెట్ల తయారీపై ప్రాస్తావించారు. ఆ దివాసీలు సంస్కృతి సాంప్రదా యాలు, ఆహార వ్యవహారాలు అద్దం పట్టేలా ఇప్పపువ్వు ల డ్డూలు తయారు చేయడం పై అభినందించారు. అంతకు ముందు విశ్వావసు నామసం వత్సరం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్ప పువ్వు లడ్డుపై పీఎం మోడీ ప్ర శంసించడం వల్ల ఎంతో సంతో షంగా ఉందని ఆదివాసి మహి ళలు పేర్కొన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించిన ఆ దిలాబాద్ లడ్డు ఇప్పుడు దేశ వ్యాప్తంగా ప్రాచుర్యాన్ని సంత రించుకుంది. కేవలం ఆదిలాబా ద్ జిల్లాకే పరిమితమైన ఈ ల డ్డూ ఇప్పుడు దేశవ్యాప్తంగా అ మ్ముడుపోతాయి. వాటి ధర ఎంతో తెలుసా మీరే ఆశ్చర్య పోతారు. ఆదిలాబాద్ జిల్లా లోని ఉట్నూర్ ప్రాంతంలో భీం భాయి అనే ఆదివాసీ గిరిజన మహిళా సహకార సంఘం అ ధ్యక్షురాలు కుమార్ బాయి నాయకత్వంలో 12 మంది మ హిళలు ఆదివాసి ఆహార్ అనే కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఇ క్కడ ఈ ఇప్పపువ్వు లడ్డూల ను త యారు చేస్తారు. వీటిని తయారు చేయడానికి మహిళ లు ఉదయాన్నే అడవి నుండి ఇప్ప పువ్వును సేకరించి,ఎండ బెట్టి, వేయించి, రుబ్బుకొని వే రుశనగ, యాలకులు, బాదం, జీడి పప్పు, బెల్లం వేసి లడ్డూ లను తయారు చేస్తారు. ఈ ల డ్డూల ధర కిలో కేవలం 400 రూపాయలు మాత్రమే. ప్రధా నమంత్రి నరేంద్ర మోడీ 2025 మార్చి 30న తన మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా తెలం గాణ లోని ఆదిలాబాద్ జిల్లా కు చెందిన గిరిజన మహిళలు తయారు చేసిన ఈ పప్పు ల డ్డూల గురించి ప్రస్తావించారు. ఈ మహిళలను ఆయన ప్రశం సిస్తూ ఇప్పపువ్వు తో వివిధ వంటకాలు తయారు చేయడం ద్వారా వారు స్వయం ఉపాధి పొందుతున్నారని, ఇది ఇతరు లకు స్ఫూర్తి దాయకమని అ న్నారు. ఈ లడ్డూలను తినడం వల్ల శరీరంలో రక్తం పరిమాణం పెరుగుతుంది. ఈ లడ్డూలను తీసుకోవడం వల్ల శరీరంలోని రక్తం పరిమాణం పెరుగుతుం ది. రక్తహీనత వంటి సమస్య లను తొలగించడంలో సహాయ పడుతుంది. ఉట్నూర్ ప్రాంతం లోని ఆశ్రమ పాఠశాలల్లోని పి ల్లలకు వీటిని పోషకమైన ఆ హారంగా పంపిణీ చేస్తున్నారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్ర ధానమంత్రి నరేంద్ర మోడీ ఈ లడ్డూల గురించి ప్రస్తావించ డంతో గిరిజన మహిళలు హ ర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభు త్వం తమ చిన్న పరిశ్రమలకు అవసరమైన పరికరాలు, వన రులను అందిస్తుందని, తద్వా రా వారు తమ ఉత్పత్తులను దేశవ్యాప్తంగా పంపిణీ చేయ గ లరని,ఎక్కువ మందికి ఉపాధి కల్పించగలరని ఆశాభావం వ్య క్తం చేశారు. ఈ పోషకమైన ల డ్డూలను ప్రధాని మోదీ ప్రశం సించారు. ఈ మహిళల కృషి ని, వారు తయారు చేసిన పోష క మైన లడ్డూలను ప్రధాన మం త్రి మోడీ ప్రశంసించారు. ఇది వారి స్వయం ఉపాధికి ఉదా హరణ మాత్రమే కాదు గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఆదిలా బాద్ జిల్లా కు చెందిన ఈ గిరి జన మహిళలు విజయగాథ. స్థానిక వనరులను ఉపయోగిం చడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను చాలా సృష్టించ వచ్చు. సమాజంలో సానుకూ ల మార్పులు ఎలా తీసుకు రావచ్చో చూపిస్తుంది. ఇటీవల జిల్లా అధికారులు సైతం నా ర్నూర్ ప్రాంతంలోని పలు గిరిజన గ్రామాలను సందర్శించి ఇప్పపువ్వు లడ్డూల తయారీ ని ప్రోత్సహించారు. ఇప్పపువ్వు లడ్డూల తయారీకి కావలసిన పరికరాలతో పాటు ఆర్థిక సాయం కూడా అందిస్తా మని అంతేకాకుండా మార్కె టింగ్ సౌకర్యం కూడా కల్పిస్తా మని వారికి భరోసా ఇచ్చి మ రింత ప్రోత్సహిస్తున్నారు. ప్ర ధానమంత్రి నోట ఈప్ప పువ్వు లడ్డు మాట వెలవడం వల్ల నే డు దేశవ్యాప్తంగా చర్చనీయాం శంగా మారింది.



## ఆదివాసి తొలితరం తుడుం దెబ్బ ఉద్యమకారుడు కోరేంగ గోవిందరావుకి ఘన నివాళి

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 31, (ప్రజా జ్యోతి)** ఆదివాసి హక్కుల పోరాట స మితి తుడుం దెబ్బ తొలితరం ఆదివాసి ఉద్యమకారుడు కో రేంగ గోవింద రావు గత 22న (శనివారం) అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలు సుకున్న తుడుందేబ్బ రాష్ట్ర కమిటీ కో కన్వీనర్ గోడం గణేశ్ తుడుం దెబ్బ సభ్యులు సోమ వారం ఆసిఫాబాద్ జిల్లా కేర మేరి మండలం చాల్ బాడి గ్రామంలోని తన నివాసానికి వెళ్లి తన ఫోటోకి పూలమాల లు వేసి నివాళులు అర్పించా రు .చాయి వాట్వాల్ వారి కు టుంబ సభ్యులను పరామర్శిం చారు. గోవిందరావు ఆదివాసు ల కోసం చేసిన సేవలను స్మరిం చుకున్నారు. కోరింగ గోవింద రావు ఆదివాసి హక్కుల కో సం, ఆదివాసి సంస్కృతి సాం ప్రదాయాల కోసం నిరంతరంగా నిజాయితీగా ఆదివాసుల కో సం తను వారి జీవితాన్ని తా గ్యం చేశారని, కోరేంగా గోవింద రావు ఎప్పటికీ ఆదివాసి ప్రజా గుండెలలో ఉంటారని, వారికి తుడుం దెబ్బ తరుపున జోహా ర్లు అర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గోడం గణేశ్ తుడుందేబ్బ రాష్ట్ర కో కన్వీన ర్, అజయ్ సామాజిక కార్యక ర్త, వేట్టి మనోజ్ తుడుందేబ్బ జీల్లా ప్రదాన కార్యదర్శి అది లాబాద్, సలాం వరుణ్,ఆది వాసి విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అదిలాబాద్ లు పాల్గొన్నారు.



## 3న జంబుగా ఐటీడీఏ నర్సరీ పండ్ల తోటల వేలం

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త**

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 31, (ప్రజా జ్యోతి)** ఐటిడిఏ ఉట్నూరు పరిధిలోని కుమరం భీమ్ ఆసిఫాబాద్ జి ల్లా కాగజ్ నగర్ మండలం లో ని జంబుగా ఉద్యాన నర్సరీ మామిడి పండ్ల తోటల వేలం ఏప్రిల్ 3న నిర్వహిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు.జంబుగా తోటలో బంగినపల్లి, దశేరి తోతాపురి, రసాలు , హిమాయత్, లాంగ్ర వంటి మామిడి హైబ్రిడ్ రకాలు ఉన్నాయని తెలిపారు.అయితే ఈ సంవత్సరం వేలంపాట లో మూడు సంవత్సరాలకు కలిపి అంటే 2025, 2026 మరియు 2027 పంట కాలానికి కలిపి ఈ పండ్ల తోటల వేలం జరుగు తున్నట్లు తెలిపారు.ఎవరికైతే తోట దక్కుతుందో ఈ మూడు సంవత్సరాల పాటు వారే పూ ర్తి స్థాయి లో ఎరువులు వేయ టం, సస్యరక్షణ చర్యలు చేప ట్టటం వంటి యాజమాన్య పద్ధ తులు చేపట్టాలి అని స్పష్టం చేశారు.ఆసక్తి కలిగిన వ్యాపా రస్తులు రూ. 10,000/- (పది వేల రూపాయలు) ధారావత్తు సొమ్ముతో ఏప్రిల్ 3న ఉదయం 11.00 గంటలకు జంబుగా ఉ ద్యాన నర్సరీ లో జరిగే బహి రంగ వేలం లో పాల్గొనాలని ప్రాజెక్ట్ అధికారి సూచించారు. వేలం లో తోటను దక్కించుకు న్నవారు సగం సొమ్మును వెంట నే చెల్లించాలి అని, మిగతా సొ మ్మును వారం రోజుల్లో చెల్లిం చాలని సూచించారు. మొత్తం సొమ్ము చెల్లించిన తర్వాత నే కాయలు కోయటానికి అనుమ తి ఉంటుంది అని స్పష్టం చేశా రు. మరిన్ని వివరాలకు ఐటిడి ఏ ప్రాజెక్టు ఉద్యాన అధికారి లేదా సంబంధిత నర్సరీ సాంకే తిక అధికారులను ఫోన్ నంబ ర్లలో (8897478825, 9441020755) సంప్రదించా లని ప్రకటనలో పేర్కొన్నారు.

## సిరిచెల్మ మల్లిఖార్జున స్వామి ఆలయాన్ని అధికారులతో కలిసి దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**ఇచ్చోడ రూరల్ మార్చి 30, (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ మండలంలోని కాకతీ యుల కాలం నాటి కొన్ని వేల సంవత్సరాల పురాతన స్వ యంభూగా వెలిసిన శివాల యం సిరిచెల్మ మల్లిఖార్జున స్వామి ఆలయన్నీ దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సో మవారం దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి కోసం 5 కోట్ల రూపాయలతో భక్తుల సౌకర్యార్థం ప్రణాళిక ఏ విందగా చేయాల అనేది స్థానిక ప్రజలతోపాటు అధికారులతో చర్చించారు. అనంతరం గ్రామ అభివృద్ధి కమిటీ ద్వారా ఏర్పా టు చేసిన మినీ ఫంక్షన్ హాల్ ను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాద వ్ ఈ సందర్భంగా ప్రారంభిం చారు. రాబోయే రోజుల్లో సిరి చెల్మ గ్రామానికి ఇచ్చోడ నుండి సిరిచెల్మ వరకు 40 కోట్లతో డ బుల్ రోడ్డు పనులు కూడా చే పడతామని అన్నారు. దీనితో పాటు సిరిచెల్మ నుండి పెంబి రోడ్డు కూడా నిర్మించే విధంగా ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పా రు. సిరిచెల్మ గ్రామానికి భక్తి ఆ ధ్యాత్మికతకు నిలయంగా మా రు స్తానీ అన్నారు. ఈ కార్యక్ర మంలో వివిధ మండలాల నా యకులు గ్రామస్తులు, ఆల యాల కమిటీ సభ్యులు అభి మానులు తదితరులు ఉన్నా రు.



## ఎమ్మెల్యే ని శాలువాతో సత్క రించిన బంజారా సంఘం నాయకులు

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 30, (ప్రజా జ్యోతి)** లంబాడాలు మాట్లాడే గోర్ బో లి భాషను 8వ షెడ్యూల్ లో చే ర్చాలని రాష్ట్ర ప్రభుత్వం తీసు కున్న నిర్ణయాన్ని హర్షిస్తూ బం జారా సంఘం హర్షం వ్యక్తం చే శారు. ఆదివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఖానా పూర్ నియోజకవర్గ శాసన స భ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ని మర్యాద పూర్వకంగా కలిశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు.ఈసం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ.రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాలకు అభ్యున్నతికి కృషి చేస్తోందని అన్నారు. రాజ్యాం గంలో పొందుపర్చిన ప్రతి ఫలా లను అందించడమే తమ ప్ర ధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బంజారా సం ఘం పెద్దలు,వివిధ సంఘాల నాయకులు,తదితరులు పాల్గొ న్నారు.